క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కణేకల్లు: సొల్లాపురానికి చెందిన రైతు జయచంద్రారెడ్డి భార్య కె.శారదమ్మ చికిత్స కోసం అయిన ఖర్చు సీఎంఆర్ఎఫ్ కింద రూ.2 లక్షలు మంజూరయ్యింది. ఈ చెక్కును వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, సర్పంచు భాస్కర్‌రెడ్డి బాధితురాలు శారదమ్మ భర్త జయచంద్రారెడ్డికి అందజేశారు. మాజీ సర్పంచు పాటిల్ బ్రహ్మానందరెడ్డి, సోమలింగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శివరామిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



విడపనకల్లులో ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందిస్తున్న వలంటీర్లు

విడపనకల్లు: గడేకల్లు,పాల్తూరు, విడపనకల్లు,వేల్పుమడుగు, కరకముక్కల, చీకలగురికిగ్రామాలకు చెందిన వంద మంది వలంటీర్లు స్వచ్ఛందంగా బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను ఎంపీడీఓ కొండయ్యకు అందించారు.
ఉరవకొండ: బూదగవికి చెందిన వలంటీర్లు 10 మంది రాజీనామా చేశారు. బుధవారం ఉరవకొండలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అమృతరాజ్‌కు రాజీనామా పత్రాలను అందించారు. వలంటీర్లు మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు.
గుమ్మఘట్ట: పూలకుంట వలంటీర్లు రాజీనామా చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గౌరిదేవికి బుధవారం రాజీనామా పత్రాలను 12 మంది వలంటీర్లు అందించారు.

జగనన్నతోనే గుర్తింపు

బ్రహ్మసముద్రం : జగనన్నతోనే వాల్మీకులకు గుర్తింపు వచ్చిందని వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు నాగిరెడ్డిపల్లి గోవిందు, నాయకులు అన్నారు. బుధవారం ముప్పలకుంట గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సునందమ్మ బాధ పల్లప్ప , ఎంపీటీసీ నరసింహులు, మండల యూత్ కన్వీనర్ కొండాపురం రాము, గోవిందప్ప , రవికుమార్ , ఓబుళేష్, గోవింద, భీంరాజ్, లింగమయ్య , పరమేష్, చన్నమల్ల, శ్రీకాంత్ , భద్ర, జనార్దన , వెంకటేశులు, అంజి, మహదేవ పాల్గొన్నారు.

25 నుంచి ఉచిత ఆంగ్ల శిక్షణ

కళ్యాణదుర్గం: ఈనెల 25 నుంచి ఆంగ్ల భావ వ్యక్తీకరణ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇంగ్లిష్ లిటరరీ అసోసియేషన్ సభ్యులు, రిటైర్డ్ లెక్చరర్ మల్లికార్జున బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెల రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు సెల్: 9849086826, 6281883733, 9985656726లో సంప్రదించాలన్నారు.

జూదరుల అరెస్ట్

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని గోళ్ల సమీపంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.4,500, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ చంద్రశేఖర్ బుధవారం తెలిపారు.

పకడ్బందీగా పంపిణీ చేయండి



సూచనలిస్తున్న ఆర్డీఓ డాక్టర్ రాణీసుస్మిత

కళ్యాణదుర్గం: సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ డాక్టర్ రాణీసుస్మిత ఆదేశించారు. బుధవారం స్థానిక మున్సిపల్ సమావేశ భవనంలో కమిషనర్ నరసారెడ్డితో కలిసి వార్డు సెక్రటరీలు, వార్డు అనెమిటీస్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ 4,5,6 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీలోని వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం

కంబదూరు: కంబదూరు పంచాయతీ పరిధిలోని అండేపల్లి, మంద,కుర్లపల్లి, కంబదూరు, జెల్లిపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. బుధవారం సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్ తాగునీటి పథకాలను మరమ్మతు చేయించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారుతి, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, వార్డు మెంబర్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

నేడు ఇప్పేరులో విగ్రహాల ప్రతిష్ట

కూడేరు: మండలంలోని ఇప్పేరులో నూతనంగా నిర్మించిన శంభు లింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, గౌరీదేవి, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట, బొడ్రాయి (గ్రామ శిల) ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

అందరినీ ఏడిపించేన్

పింఛన్‌దారులకు చంద్రగ్రహణం

- చంద్రబాబు అక్కసుకు బలైన పింఛన్‌దారులు
- ఇన్నాళ్లూ ఇంటి ముంగిటే పింఛన్
- నేడు సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి

ప్రతి నెలా ఒకటోతేదీ ఇంటివద్ద దర్జాగా పింఛన్ తీసుకునే వృద్ధులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, దివ్యాంగులకు చంద్రగ్రహణం పట్టుకుంది. చంద్రబాబు పుణ్యమా అని సచివాలయాలకు వెళ్లి పింఛన్ తీసుకోవాల్సిన దుస్థితి వచ్చింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి ఇంటిముంగిటే పింఛన్ పంపిణీ చేశారు. ఇంటివద్దే సేవలు అందిస్తున్న వలంటీర్లపై పగ పెంచుకున్న చంద్రబాబు.. వారిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి, వారిపైనే ప్రతాపం తీర్చుకుంటున్నాడు. దీంతో బుధవారం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధి గ్రస్తులు పింఛన్ సొమ్ము కోసం అష్టకష్టాలు పడి గ్రామ/వార్డు సచివాలయాల వద్దకు వెళ్లాల్సి వచ్చింది. చంద్రబాబు తీరుపైన పింఛన్‌దారులు దుమ్మెత్తి పోస్తున్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటుతో టీడీపీకి బుద్ధి చెప్తామని అన్నారు.

– రాయదుర్గం/కళ్యాణదుర్గం/ఉరవకొండ:



బొమ్మనహాళ్ మండలం గోవిందవాడ సచివాలయం వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధులు



గుమ్మఘట్ట మండలం కేపీ దొడ్డి పంచాయతీ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధులు



సంతే కొండాపురం గ్రామ సచివాలయం వద్ద పడిగాపులు కాస్తున్న పింఛన్‌దారులు



పాల్తూరులో సచివాలయం-2 వద్ద వేచిఉన్న పింఛన్ లబ్ధిదారులు



ఉరవకొండ: పింఛన్ కోసం వచ్చి వెనుదిరుగుతున్న వృద్ధులు



శెట్టూరులో పింఛన్ కోసం వేచిచూస్తున్న దృశ్యం

ఓటుతో బుద్ధి చెప్తాం



టీడీపీ హయాంలో పింఛన్ సొమ్ము వచ్చే వరకూ ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చేది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మా కష్టాలు తొలగిపోయాయి. వలంటీర్లు ప్రతి నెలా 1వ తేదీనే మా ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చారు. చంద్రబాబు పుణ్యమా అని పింఛన్ తీసుకునేందుకు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. టీడీపీ నేతల కుట్రలు, కుతంత్రాలను ఓటుతో తిప్పికొడతాం.

– వండ్రమ్మ, వృద్ధురాలు, గోవిందవాడ

మాపై చంద్రబాబుకు పగ



టీడీపీ హయాంలో పింఛన్ పొందాలంటే నానా యాతన పడేవాళ్లం. అలాంటి పరిస్థితి లేకుండా వలంటీర్లు ప్రతి నెలా ఠంచన్‌గా 1వ తేదీనే ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేవారు. ఆ సొమ్ముతో ఆస్పత్రికి, మందులు, ఇంటి ఖర్చులకు వాడుకునేవాళ్లం. టీడీపీ కుట్రలు పన్ని వలంటీర్లను పింఛన్ పంపిణీ విధుల నుంచి తప్పించింది. మళ్లీ పింఛన్ కోసం ఎదరు చూడాల్సి వస్తుందేమో అని భయంగా ఉంది.

– బోయ హనుమంతు, దివ్యాంగుడు, ఉద్దేహాళ్

'దుర్గం'లో కాలవ ఒరగబెట్టిందేమీ లేదు

- ఇంటింటా ప్రచారంలో మెట్టు, జిల్లా అధ్యక్షుడు పైలా



ఎన్నికల ప్రచారం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య

రాయదుర్గం: మంత్రిగా పనిచేసిన కాలవ శ్రీనివాసులు రాయదుర్గానికి ఒరగబెట్టిందేమీలేదని, టీడీపీ అసత్య ప్రచారాలను ఏ ఒక్కరూ నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని 6, 7వ వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు తట్టే మంజునాథ, శివపుత్ర ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పార్టీ అబ్జర్వర్ పామిడి వీరాంజనేయులు, పట్టణ కన్వీనర్ అరవ శివప్పలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

చంద్రబాబు దిగజారుడు రాజకీయం..

అనంతరం విలేకరుల సమావేశంలో పైలా, మెట్టు మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గడపలోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రజల నుండి అపూర్వ ఆధరణ లభిస్తోందన్నారు. మా ఓటు జగన్‌కు తప్పా మరొక్కరికి వేయబోమని భరోసా ఇస్తున్నారని చెప్పారు. పింఛన్ల పంపిణీ పై తెలుగుదేశం పార్టీ దుర్మార్గమైన కుట్ర బయటపడిందని ఆరోపించారు.

మంత్రిగా ఉండి ఏం చేశావ్?

టీడీపీ హయాంలో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పదవి అనుభవించిన కాలవ శ్రీనివాసులు తన హయాంలో రాయదుర్గానికి ఒరగబెట్టిందేమీలేదని పైలా, మెట్టు అన్నారు. అధికారాలు చేతిలో ఉన్నప్పుడు చేతకాని పనులు.. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో గెలిపిస్తే చేస్తానని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలీబాష, కౌన్సిలర్లు శ్రీనివాస రెడ్డి, కొంతెం దేవరాజు, పొరాళ్ల గోవిందరాజులు, గౌని లావణ్య, శ్రీలక్ష్మి, పైతోట సంజీవ, ప్రతాప్, కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జులు నిజాముద్దీన్, దివాకర్, బషీర్, గోల్డ్ ఇస్మాయిల్, పైతోట రఘు, గోరంట్ల సత్తి, పార్టీ నాయకులు వరకూటి హంపారెడ్డి, పొరాళ్ల శివ, వైజాక్ రవి పాల్గొన్నారు.

56 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో పైలా, ఉమా, వీరాంజనేయులు



అశోక్‌ను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న తలారి రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్టలో 27 కుటుంబాలు, తిమ్మగానిపల్లికి చెందిన 23 కుటుంబాలు, కొత్తూరు గ్రామానికి చెందిన ఆరు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో బుధవారం చేరాయి. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో వీరు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం పైలా, ఉమా, ఏడీసీసీబీ మాజీ చైర్మన్ వీరాంజనేయులు విలేకరులతో మాట్లాడారు. కళ్యాణదుర్గం, అనంతపురం, గుంతకల్లు నియోజకవర్గంలోని టీడీపీ టికెట్లను డబ్బులకు అమ్ముకున్న ఘనత చంద్రబాబుదేనన్నారు. సభ్యత్వం కూడాలేని అమిలినేని సురేంద్రబాబుకు టికెట్ కేటాయించారన్నారు. కొత్తూరు సర్పంచ్ బాబు, నాయకులు దొడగట్ట నారాయణ, బసవరాజు, సత్తి, ఉమేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కళ్యాణదుర్గం: మోరేపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త అశోక్ టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాడు. బుధవారం శెట్టూరు లో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య సమక్షంలో అశోక్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. నాయకులు రామాంజనేయులు, ధనుంజయ పాల్గొన్నారు.

టీడీపీ హామీలను నమ్మరు

బెళుగుప్ప: టీడీపీ మోసపూరిత హామీలను ప్రజలు ఎవరూ నమ్మరని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న అన్నారు. బుధవారం బెళుగుప్ప బీసీ కాలనీలో ఇంటింటా విశ్వన్న కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు,బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షులు శివలింగప్ప, నక్కలపల్లి దుద్దేకుంట సర్పంచ్‌లు రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, రామిరెడ్డి, మాజీ సర్పంచ్ రామేశ్వరరెడ్డి, గ్రామ కన్వీనర్‌లు పూల ప్రసాద్, శీనానాయక్, తిప్పేస్వామినాయక్, గురుమూర్తి రెడ్డి, ఎంపీటీసీ శకుంతలాబాయి, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి తిప్పేస్వామి, వైస్ సర్పంచ్ పాతన్న, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తంరాజు, నాయకులు తిమ్మారెడ్డి, వెంకటేశులు, నారాయణ, పాల తిప్పేస్వామి, రాము రాయల్, కిష్టప్ప, బాబు రెడ్డి, బండయ్య, నాగభూషణ, బీమన్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న తిప్పేస్వామి, ఉమామహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం రూరల్: త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, తలారి రంగయ్యను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేతలు తిప్పేస్వామి, మాదినేని ఉమామహేశ్వ నాయుడు కోరారు. అభ్యర్థించారు. బుధవారం మున్సిపాలిటీలోని 13,14 వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు రెండుసార్లు ఓటు వేయాలని తిప్పేస్వామి, ఉమామహేశ్వరనాయుడు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్ జయం ఫణీ, కౌన్సిలర్లు గంగమ్మ, లక్ష్మన్న, కోఆప్షన్ మెంబర్లు అబ్జల్, మారుతి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్షా, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, నాయకులు సుధీర్, శ్రీకాంత్ రెడ్డి, సత్తి, తిరుమల వెంకటేశులు, దొడగట్ట నారాయణ, దొడగట్ట బసవరాజు, కిరిటీ యాదవ్, బిక్కిహరి, రమేష్, తిమ్మరాజు, ఉమాపతి, నాగభూషన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

కుందుర్పి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోమారు సీఎంగా ఎన్నుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పాశం నాగరంగస్వామి యాదవ్ కోరారు. బుధవారం ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి తూముకుంటలో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి శేషానందరెడ్డి, రాధాకృష్ణగౌడ్,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని కామక్కపల్లిలో ఎంపీపీ మారుతమ్మ, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ తదితరులు బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ హనుమంతప్ప, కౌన్సిలర్ అర్చన, జేసీఎస్ మంల కన్వీనర్ ఆంజనేయులు, నాయకులు హనుమంతురాయుడు, మల్లి, రామాంజనేయులు, మల్లన్న, నారాయణరెడ్డి, గోళ్ల సూరి, అంజి, మల్లి, మల్లన్న పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లేదు

రాయదుర్గం: పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లేదని టీడీపీ నాయకులు అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన వారికి కాకుండా ఇతరులకు ప్రాధాన్యత కల్పించడంపై తెలుగుయువత జిల్లా కార్యదర్శి మురళీ ఆధ్వర్యంలో వందలాది మంది టీడీపీ నాయకులు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ పార్టీ కోసం ఆస్తులు పోగొట్టుకుని, కేసులు పెట్టించుకున్న వాళ్లం మేమున్నామని, కనీసం తమను సంప్రదించకుండా తమ ప్రత్యర్థి అయిన కౌన్సిలర్‌ను టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఎలా చేర్చుకుంటారని నిలదీశారు. ఈమె చేరికపై పునరాలోచించుకోవాలని వారు కోరారు. పార్టీలో జరిగే పరిణామాలను టీడీపీ నేత నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. తాము ఎవరి వర్గం కాదని, టీడీపీ వర్గమని అన్నారు. తమకు జరిగిన అన్యాయం పార్టీలో మరెవరికీ జరగరాదనే ఈ సమావేశం నిర్వహించాల్సి వచ్చిందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మాజీ మహిళా కౌన్సిలర్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలపై సమావేశంలోనే కంటతడి పెట్టారు.

హోం ఓటర్లను గుర్తించండి

కళ్యాణదుర్గం రూరల్: హోం ఓటర్లను గుర్తించాలని అధికారులకు ఆర్‌డీఓ రాణిసుస్మిత సూచించారు. బుధవారం స్థానిక ఆర్‌డీఓ కార్యాలయంలో అధికారులు, అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులను గుర్తించాలని సూచించారు. అనంతరం మున్సిపాల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి పింఛన్ పంపిణీపై అవగాహన కల్పించారు.

వాళ్లంతా టీడీపీ వారే



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కంబదూరు: తిమ్మాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరినట్లు చెప్పుకోవడం సరికాదని వైఎస్సార్‌సీపీ నాయకులు ఖండించారు. బుధవారం సర్పంచ్ హరినాథ్,వార్డు మెంబర్ చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనరాజ్ విలేకరులతో మాట్లాడారు. కళ్యాణదుర్గం టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు టీడీపీకి చెందిన వారికే పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరినట్లు ప్రచారం చేసుకోవడం దుర్మార్గమన్నారు. టీడీపీలోకి చేరిన వారంతా టీడీపీ కార్యకర్తలేనని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఎవరూ టీడీపీలోకి చేరలేదన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

కంబదూరు: ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం రవాణాను అరికట్టేందుకు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేస్తున్నట్లు డీఎస్పీ బి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం కంబదూరు బోర్డర్ చెక్‌పోస్టును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించాలని సూచించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



మెట్టు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

కణేకల్లు: గంగలాపురానికి చెందిన పలువురు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో సోమప్ప గారి ఎర్రిస్వామి, బోయ ఎర్రిస్వామి, రవి, చంద్రగిరి భీమ న్న, పాల్తూరు హనుమంతు, చాకలి వెంకటేశులు, రామాంజనేయులు, దరోజి ఎర్రిస్వామి, ఆంజనేయులు, హరిజన ఎర్రిస్వామి, ఆదెప్ప, రమేష్, తాయన్న తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, నాయకులు ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, గంగలాపురం ముత్తు, దేవేంద్ర, హళ్లి నాగరాజు, హనుమంతరావు, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, కోకుర్తి తుకారం, మారెంపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాయల ఫకీరు

- ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: చంద్రబాబు పూటకో మాట, పూటకో వేషం వేసే మాయల ఫకీరు లాంటోడని, టీడీపీ నాయకులకు ఓటు అడిగే అర్హత లేదని, అలాంటి మోసగాళ్లకు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కరకముక్కల గ్రామంలో విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ సర్పంచు రామాంజనరెడ్డి, ఎంపీటీసీ కురుబ మల్లికార్జన పెద్ద మల్ల, కురుబ రామన్న, మహేశ్, పరంగి గోపాల్, వడ్డే వెంకటేశులు, తదితర నాయకులు స్వాగతం పలికారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ జగన్‌ను ఎదుర్కొనే దమ్ము లేక, దేశంలోని పార్టీలన్నీ ఏకమయ్యాయన్నారు. మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని ఓటర్లను అడిగే ధైర్యం చంద్రబాబుకు లేదన్నారు.

కరకముక్కల అభివృద్ధికి కృషి :

కరకముక్కల గ్రామానికి రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం కింద దాదాపు రూ.2 కోట్లు, రైతుల ఖాతాలోకి పడిందన్నారు. నాలుగున్నరేళ్లలో పథకాల ద్వారా రూ.20 కోట్లు నేరుగా మహిళలు ఖాతాలోకి జమ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, ఎంపీపీ కరణం పుష్పావతి, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కరణం భీంరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, బీసీ సెల్ మండల నాయకులు కురుబ గిరిబాబు, వైస్ సర్పంచు ఆదిమల్ల వడ్డే వెంకటేశులు, రామన్న, గోపాల్, వీరన్న, హంపయ్య, మహేశ్, ఉమాశంకర్, చట్టిబాబు, రియాజ్, రాముడెడ్డి, జగదీష్‌రెడ్డి, కురబ రామన్న, మఠం మల్లికార్జున, రాఘవేంద్ర రెడ్డి, ధనుంజయరెడ్డి, దేశాయ్ సిద్దార్థ, నాగరాజు, మహిళా అధ్యక్షురాలు రోజా పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ పెద్దన్న మృతి



పెద్దన్న మృతదేహానికి నివాళులర్పిస్తున్న విశ్వేశ్వరరెడ్డి

బెళుగుప్ప: కాలువపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ జాబిల్లి పెద్దన్న (65) బుధవారం మృతిచెందాడు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి పెద్దన్న మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. మృతుడి భార్య తులసమ్మ, కుమారుడు అశోక్, సోదరుడు కుళ్లాయస్వామిని పరామర్శించారు. పార్టీ జిల్లా బీసీసెల్ అధ్యక్షులు సీపీ వీరన్న, సర్పంచ్ ఎండీ పెద్దన్న, మాజీ ఎంపీటీసీ వెంటేశులు, మాజీ సర్పంచ్ తిమ్మన్న, నాయకులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చాంద్‌బాషా, కృష్ణారెడ్డి, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యం

- ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



బసంపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

శెట్టూరు: ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యమని, సంక్షేమ పథకాలతో మీ జీవితం చల్లంగుండాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి, వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రం శెట్టూరు, బసంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు మార్కెట్ యార్డ్‌చైర్మన్ తిమ్మరాజమ్మ, జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్లు సోమనాథరెడ్డి, శివన్న యాదవ్, తిమ్మరాజు, నాయకులు తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, శ్యామ్ సుందర్ చౌదరి కార్యకర్తలతో కలిసి ఎంపీకి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఐదేళ్లల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. రంగయ్య మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రి పనిచేశారని, ప్రజలకు ఏమి మేలు చేకూరిందన్నాడు. చంద్రబాబు పేరు చెప్తే గుర్తొచ్చే ఒక్క పథకమైనా చెప్పండి అంటూ ప్రజలను ప్రశ్నించారు. కళ్యాణదుర్గంలో అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీని ఆదరిస్తున్నారని, వారికి అండగా ఉండి కళ్యాణదుర్గం అభివృద్ధి చేస్తానని రంగయ్య అన్నారు. అన్ని చెరువులకూ సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకుంటామన్నారు. రైతు కూలీలను, వ్యాపారులను ఇలా అన్ని వర్గాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, కురుబ సంఘం అధ్యక్షులు దొణస్వామి, వైస్ ఎంపీపీలు చెవుల కిష్టప్ప, ముత్యాలు, నాయకులు రామకృష్ణ, హరినాథరెడ్డి, బొమ్మజ్జి రమేష్, మహాబలి, వీరాంజనేయులు, వీరభద్రప్ప, మంజునాథ రెడ్డి, లింగప్ప, సుధాకర్, టైలర్ వన్నూరుస్వామి, నాగేంద్ర, దేవిలాల్, మాజీ ఎంపీపీ రామభీమప్ప, సింగిల్ విండో అధ్యక్షులు ఎర్రిస్వామి, ఎంపీపీ మారుతమ్మ, జేసీఎస్ కన్వీనర్ అర్చన పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య పర్యటన

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఉదయం 7 గంటలకు ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలయ్యింది.